మీ సమస్యను
మీడియాకు చెప్పాలని ఉందా?

**M.V.S.G.TILAK** M.Sc., B.Ed.
Uttarandra Regional Bureau Chief
*MANAM* daily paper AP & TG
journalist.tilak03@gmail.com
Whatsapp : 9494524365
Please send ur news items,
we will publish it on our platform.
manamepaper.com

సంప్రదించండి





# మనం

జనం కోసం అక్షర యజ్ఞం...

ఉమ్మడి
## ఉత్తరాంధ్ర జిల్లాలు

ఆదివారం | 21 | జూన్ | 2026 | పేజీలు : 10


# భారత ఆరోగ్య రంగానికి ప్రోటిజెనిక్స్ సేవలు ఆదర్శం

- రాష్ట్రంలోనే తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్న సంస్థ సంకల్పం సంతోషకరం
- ప్రోటీజెనిక్స్ సంస్థను ఆదర్శంగా తీసుకొని స్వదేశంలో పెట్టుబడులు పెట్టండి
- విదేశాల్లో ఉన్న తెలుగువారికి పల్లా శ్రీనివాస్ పిలుపు
- ప్రోటీజెనిక్స్ ప్లాంట్‌ను సందర్శించిన ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్



2వ పేజీలో

**విశాఖపట్నం , జూన్ 20 ( మనం న్యూస్ ) :** దేశంలో అత్యవసరమైన ప్లాస్మా ఆధారిత ఔషధాల తయారీలో స్వదేశీ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు విశాఖ వేదికగా ప్రోటిజెనిక్స్ సంస్థ చేస్తున్న కృషిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాస్ కొనియాడారు. సంస్థ ప్రతినిధుల ఆహ్వానం మేరకు ఆయన సంస్థ కార్యకలాపాలను పరిశీలించి, సంస్థ యాజమాన్యంతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ... "ఆంధ్రప్రదేశ్‌లో ప్లాస్మా ప్రోటీన్ థెరప్యూటిక్స్‌పై దృష్టి సారించిన మొట్టమొదటి సంస్థగా ప్రోటిజెనిక్స్ లైఫ్ సైన్సెస్ సంస్థ గుర్తింపు పొందింది. దేశంలో అత్యవసరమైన ప్లాస్మా ఆధారిత ఔషధాల

## కూర్మన్నపాలెం- దువ్వాడ రోడ్డు విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేయండి : జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



2వ పేజీలో

**విశాఖపట్నం , జూన్ 20 ( మనం న్యూస్ ) :** జీవీఎంసీ గాజువాక జోన్ 87 వార్డు లో కూర్మన్నపాలెం నుండి దువ్వాడ వరకు మంజూరైన 100 అడుగుల రోడ్డు విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, 86వ వార్డు కూర్మన్న పాలెంలో రావులచెరువుకు విద్యుత్తు దీపాలు,సుందరీకరణ అభివృద్ధికి



## సామాజిక భద్రతా పథకాలు, విద్యా రుణాలకు ప్రాధాన్యత ఇవ్వాలి

- ప్రాధాన్య రంగాల లక్ష్యాలను బ్యాంకులు తప్పనిసరిగా చేరుకోవాలి
- జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశంలో జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి

**విశాఖపట్నం , జూన్ 20 ( మనం న్యూస్ ) :** జిల్లాలో సామాజిక భద్రతా పథకాల అమలుకు, విద్యార్థులకు విద్యా రుణాల మంజూరుకు, పారిశ్రామిక అభివృద్ధికి అవసరమైన రుణాల పంపిణీకి బ్యాంకులు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి సూచించారు. శనివారం

## విశాఖ నగర పోలీసులకు వరుసగా రెండో ఏడాది ప్రతిష్టాత్మక అవార్డు!




**విశాఖపట్నం , జూన్ 20 ( మనం న్యూస్ ) :** విశాఖపట్నం నగర పోలీసు కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి, చొరవతో అమలవుతున్న "మిషన్ జ్యోతిర్గమయ" భిక్షాటన నిర్మూలన ఒ నిరాశ్రయుల పునరావాస కార్యక్రమానికి గుర్తింపుగా, న్యూఢిల్లీలో నిర్వహించిన 103వ ఎస్ కే ఓ సి హెచ్ అవార్డుల ప్రధానోత్సవంలో విశాఖ నగర పోలీసులకు ప్రతిష్టాత్మక స్కాచ్ అవార్డ్ 2026 లభించింది. ఈ కార్యక్రమం ద్వారా 511 మంది యాచకులకు పునరావాసం కల్పించడం, 123 మందిని కుటుంబాలతో కలపడం, వందలాది మందికి ఆశ్రయం, వైద్యం, కౌన్సెలింగ్ అందించడం ద్వారా సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడంలో విశాఖ నగర పోలీసులు విశేష సేవలందించారు. 2025లో రోడ్ ట్రాఫిక్ యాక్సిడెంట్ విక్టిమ్ ఆసీస్ సెంటర్ సేవలకు స్కాచ్ అవార్డు పొందిన విశాఖ నగర పోలీసులు, ఇప్పుడు వరుసగా రెండో ఏడాది ఈ అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకున్నారు.

## దువ్వాడ పై కేసు నమోదు



**హిరమండలం , జూన్ 20 ( మనం న్యూస్ ) :** దువ్వాడ శ్రీనివాస్ పై హిరమండలం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదుచేశారు. ఇటీవల 75 కోట్ల పెందుర్తి పేదల బియ్యం కుంభకోణం పై మంత్రిని ప్రశ్నించినందుకు దువ్వాడ పై చర్యలు. చేపట్టనున్నారు. ఈ నెల 20 లోగా స్వయంగా హిరమండలం పోలీస్ స్టేషన్ కు హాజరు కావాలని దువ్వాడ కు నోటీసులు జారీ చేశారు.గతంలో పవన్ కళ్యాణ్ ని విమర్శించారని రాష్ట్రంలో పలు పోలీస్ స్టేషన్ లలో దువ్వాడ పై కేసులు నమోదు చేశారు .ఆయా కేసులలో దువ్వాడ పై చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించినట్లు బోగట్టా, అందుకు పాత కేసులతో దువ్వాడ ను నిర్భందించాలని తద్వారా దువ్వాడ నోటికి కళ్లెం వెయ్యాలని మంత్రి ఆలోచన.ఈ నెల 22 వ తారీఖున హిరమండలం పోలీస్ స్టేషన్ కు దువ్వాడ హాజరౌవుతారన్నట్లు విశ్వసనీయంగా తెలిసిందే.

# భారత ఆరోగ్య రంగానికి ప్రొటిజెనిక్స్ సేవలు ఆదర్శం



**ఒకటి తరువాయి** తయారీలో స్వదేశీ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు విశాఖలోని జీనోమ్ వ్యాలీ వేదికగా ప్రొటిజెనిక్స్ చేస్తున్న ప్రయత్నాలు అభినందనీయం. ఆరోగ్య రంగంలో ఆత్మనిర్భర భారత్ లక్ష్య సాధనకు ఇటువంటి బయోటెక్నాలజీ సంస్థలు కీలక పాత్ర పోషిస్తాయి. 2021లో ఎన్నారై వైద్యుల బృందం స్థాపించిన ఈ సంస్థ ప్రస్తుతం ఇన్‌ట్రావీనస్ ఇమ్యూనోగ్లోబులిన్ , హ్యూమన్ ఆల్బుమిన్, ఫ్యాక్టర్ ఎ×××, ఫ్యాక్టర్ ×శ, ఫైబ్రిన్ సీలెంట్ కిట్ వంటి కీలక ప్లాస్మా ఆధారిత ఉత్పత్తుల అభివృద్ధిలో ముందంజలో ఉంది. రోగనిరోధక లోపాలు, ఆటో ఇమ్యూన్ వ్యాధులు, రక్తస్రావ సంబంధిత సమస్యలు, క్యాన్సర్ చికిత్స వంటి రంగాల్లో ఈ ఉత్పత్తులు ఎంతో ఉపయోగకరం. రాబోయే కాలంలో దేశీయ అవసరాలను తీర్చడంతో పాటు అంతర్జాతీయ స్థాయిలో కూడా ప్రొటిజెనిక్స్ తన ముద్ర వేయనుంది. ఆంధ్రప్రదేశ్‌లో బయోటెక్నాలజీ రంగ అభివృద్ధికి విశేష అవకాశాలు ఉన్నాయి. విశాఖపట్నం సహా రాష్ట్రంలోని పారిశ్రామిక వాతావరణం, పెట్టుబడులకు అనుకూలమైన విధానాలు ఇటువంటి పరిశ్రమల అభివృద్ధికి దోహదపడతాయి. ప్రొటీజెనిక్స్ సంస్థను ఆదర్శంగా తీసుకొని విదేశాల్లో ఉన్న తెలుగువారు స్వదేశంలో పెట్టుబడులు పెట్టండి" అని పిలుపునిచ్చారు. సంస్థను సందర్శించిన సందర్భంగా ప్రభుత్వం నుండి ప్రోత్సాహం, సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని పల్లా శ్రీనివాస్ హామీ ఇచ్చారు. ప్రజల ఆరోగ్య భద్రతకు, దేశ వైద్య రంగ స్వావలంబనకు తోడ్పడే సంస్థలతో ప్రభుత్వం, సమాజం కలిసి నడవాల్సిన అవసరం ఉందన్నారు.

# సామాజిక భద్రతా పథకాలు, విద్యా రుణాలకు ప్రాధాన్యత ఇవ్వాలి

**ఒకటి తరువాయి** కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్షా కమిటీ (డీఎల్ఆర్‌సీ) సమావేశంలో ఆమె బ్యాంకర్లతో కలిసి వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు విద్యా రుణాలు విరివిగా మంజూరు చేయాలని, అర్హులైన లబ్ధిదారులకు గృహ నిర్మాణ రుణాలు సులభతరంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సామాజిక భద్రతా పథకాల అమలులో బ్యాంకులు చురుకైన పాత్ర పోషించాలన్నారు. ప్రాధాన్య రంగాల కింద నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అన్ని బ్యాంకులు పూర్తిస్థాయిలో సాధించాలని ఆదేశించారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల కింద నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. విశాఖపట్నం జిల్లా పారిశ్రామిక కేంద్రంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, స్టార్టప్‌లు, పారిశ్రామిక యూనిట్లకు అవసరమైన రుణాలను ప్రాధాన్యతతో మంజూరు చేయాలని బ్యాంకర్లకు సూచించారు. ప్రభుత్వ పథకాలు, రుణ సదుపాయాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు గ్రామ, వార్డు స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. బ్యాంకింగ్ సేవలను మరింత మంది ప్రజలకు చేరువ చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఎల్డీఎం) శ్రీనివాసరావు, ఆర్బీఐ ప్రతినిధి రవీంద్ర, డీఆర్‌డీఏ పీడీ లక్ష్మీపతి, యూసీడీ ఇన్‌చార్జి పీడీ రమణ, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

# భారీ వర్షం కారణంగా యోగాంధ్ర కార్యక్రమం వేదిక మార్పు

## జిల్లా రెవెన్యూ అధికారి ఎం. విశ్వేశ్వరనాయుడు

**విశాఖపట్నం , జూన్ 20 ( మనం న్యూస్ ) :** భారీ వర్షం కురిసి యోగా కోసం వేసిన మ్యాటీలు, ఇతర సామాగ్రి తడిసిపోయిన నేపథ్యంలో ఆదివారం నిర్వహించనున్న జిల్లా స్థాయి యోగాంధ్ర కార్యక్రమం వేదికను మార్చినట్లు జిల్లా రెవెన్యూ అధికారి ఎం. విశ్వేశ్వరనాయుడు తెలిపారు.

ఆర్కే బీచ్‌లో నిర్వహించాల్సిన కార్యక్రమాన్ని బీచ్ రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ హాల్‌కు ఆనుకుని ఉన్న సాగరిక ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో పాల్గొనే ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, యువత, యోగా సాధకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఇతర భాగస్వాములు ఈ మార్పును గమనించి నేరుగా సాగరిక ఫంక్షన్ హాల్‌కు చేరుకోవాలని కోరారు. కార్యక్రమం నిర్ణయించిన సమయానికే ప్రారంభమవుతుందని, మిగతా ఏర్పాట్లలో ఎలాంటి మార్పులు లేవని ఆయన తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు ఈ సమాచారాన్ని కార్యక్రమంలో పాల్గొనేవారికి వెంటనే తెలియజేయాలని సూచించారు.

# కూర్మన్నపాలెం- దువ్వాడ రోడ్డు విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేయండి : జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

**ఒకటి తరువాయి** పరిశీలించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని గాజువాక జోనల్ కమిషనర్ బి ఆర్ ఎస్ శేషాద్రి ను, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులను జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. శనివారం ఆయన వారితో , మాజీ కార్పొరేటర్ లేళ్ల కోటేశ్వరరావు తో కలిసి రోడ్డు విస్తరణ పనులను, రావులచెరువు ను స్వయంగా పరిశీలించారు. ఈ పరిశీలనలో ముందుగా 87 వ వార్డు కూర్మన్నపాలెం నుండి దువ్వాడ వరకు మంజూరైన 100 అడుగుల రోడ్డు విస్తరణ పనులను పరిశీలించి జాప్యంపై ఆరా తీశారు. 100 అడుగుల రోడ్డు విస్తరణకు మార్క్ చేసిన విధంగా రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని , ఆక్రమణలు వెంటనే తొలగించాలని, కాలువలు నిర్మాణం, స్థలాలకు సంబంధించి టిడిఆర్లు విడుదల, ఆస్తుల విషయమై అడ్డంకులు ఉంటే వెంటనే ఇంజనీరింగ్ ,టౌన్ ప్లానింగ్ అధికారులు సంయుక్త కార్యాచరణ చేపట్టి చీఫ్ సిటీ ప్లానర్ వారి సలహాలకు అనుగుణంగా కార్యాచరణ చేపట్టి రోడ్డు విస్తరణ పనులను వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్ శేషాద్రికి,ఉప కార్యనిర్వాహక ఇంజనీరు తులసి, సహాయక ఇంజనీర్ శివ కు కమిషనర్ ఆదేశించారు.అనంతరం 86వ వార్డు లో కూర్మన్నపాలెం రావులచెరువును పరిశీలించారు. వర్షాధార చేరువైన రావులచెరువు ను అభివృద్ధి పరిచినట్లయితే పరిసర ప్రాంతాల్లో నీటి ఎద్దడిని అధిగమించవచ్చని , నివాసితుల వ్యాయామాలకు ,నడకకు ఇబ్బంది కలుగుతున్నందున విద్యుత్ దీపాలు కూడా ఏర్పాటు చేయాలని స్థానికులు ,మాజీ కార్పొరేటర్ లేళ్ల కోటేశ్వరరావు కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు. కమిషనర్ చెరువు ప్రాంతాన్ని పరిశీలించి విద్యుత్ దీపాల ఏర్పాటుకు పరిశీలించి తగిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని జోనల్ కమిషనర్ శేషాద్రికి , ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ శ్రీనివాసరావుకు కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సహాయక ఇంజనీర్లు ,ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో విశిష్ట ప్రతిభకు గుర్తింపు..చిన్నారావుకు ఘన సన్మానం

**ఆనందపురం , జూన్ 20 ( మనం న్యూస్ ) :** ప్రజాసేవను పరమావధిగా భావించి, గ్రామీణ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థకు అంకితభావంతో సేవలందిస్తున్న గ్రామ రెవెన్యూ సహాయకులకు ప్రభుత్వం అందిస్తున్న గుర్తింపు మరింత ఉత్సాహాన్ని నింపుతోంది. రెవెన్యూ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆనందపురం మండలం పెద్దిపాలెం గ్రామానికి చెందిన గ్రామ రెవెన్యూ సహాయకుడు ఉప్పాడ చిన్నారావు తన విధి నిర్వహణలో కనబరిచిన నిబద్ధత, క్రమశిక్షణ, ప్రజల పట్ల సేవా దృక్పథానికి గుర్తింపుగా ఘన సన్మానం అందుకున్నారు. గ్రామస్థాయిలో రెవెన్యూ సేవలను సమర్థవంతంగా అందించడంలో, ప్రభుత్వ పథకాల అమలులో, ప్రజల సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషిస్తూ ఆదర్శప్రాయంగా విధులు నిర్వర్తిస్తున్న ఉప్పాడ చిన్నారావును ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు అభినందించారు. ఆయన సేవలు ఇతర సిబ్బందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని కొనియాడారు. ఈ సందర్భంగా నిర్వహించిన సత్కార కార్యక్రమంలో విశాఖ జిల్లా రెవెన్యూ సేవల పరిరక్షణ సంఘం జిల్లా అధ్యక్షుడు త్రినాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యాంప్రసాద్, విశాఖ జిల్లా ఉద్యోగుల సంయుక్త చర్యా సమితి అధ్యక్షుడు నాగేశ్వరరెడ్డి, విశాఖ జిల్లా



గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షుడు పోతిన వెంకట అప్పారావు తదితరులు పాల్గొని ఉప్పాడ చిన్నారావును శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, ప్రభుత్వ పరిపాలనలో గ్రామ రెవెన్యూ సహాయకుల పాత్ర అత్యంత కీలకమైందని పేర్కొన్నారు. గ్రామస్థాయిలో ప్రభుత్వ యంత్రాంగానికి ప్రజల మధ్య వారధిగా నిలుస్తూ సేవలందిస్తున్న సిబ్బంది అంకితభావాన్ని గుర్తించి ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. విధి నిర్వహణలో నిష్ఠ, ప్రజల పట్ల బాధ్యత, సేవాభావం కలిగిన ఉద్యోగులకు లభించే గౌరవమే ఈ సన్మానమని అభిప్రాయపడ్డారు. సన్మానం అందుకున్న ఉప్పాడ చిన్నారావు మాట్లాడుతూ తనపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే సేవాస్ఫూర్తితో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజాసేవకు అంకితమైన ఉద్యోగులకు సమాజం నుంచి లభిస్తున్న ఈ తరహా గుర్తింపులు మరింత బాధ్యతతో పనిచేసేందుకు ప్రేరణగా నిలుస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు.

# ఘనంగా గీతం వైద్య కళాశాలల పట్టభద్రుల దినోత్సవం




**భీమునిపట్నం , జూన్ 20 ( మనం న్యూస్ ) :** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా గల గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్‌సర్) మరియు గీతం దంత వైద్య కళాశాలల నుంచి వైద్య విద్యను విజయ వంతంగా పూర్తి చేసుకున్న 315 మంది విద్యార్థులకు పట్టభద్రుల దినోత్సవాన్ని నగరంలోని గాదిరాజు ప్యాలెస్‌లో ఘనంగా నిర్వహించారు. మొత్తం 153 మంది విద్యార్థులకు ఎమ్‌బిబిఎస్ డిగ్రీలను, 80 మంది విద్యార్థులకు బిడిఎస్ డిగ్రీలను 50 మంది విద్యార్థులు ఎమ్‌డి మరియు ఎమ్.ఎస్ డిగ్రీలను, 32 మంది దంత వైద్య విద్యలో పిజి డిగ్రీలను (ఎమ్‌డిఎస్) అందుకున్నారు. ఇంత పెద్ద సంఖ్యలో వైద్య విద్యను పూర్తి చేసుకుని విద్యార్థులు డాక్టర్లుగా ఒకే విద్యా సంస్థ నుంచి ఒకే రోజు బయటకు రావడం విశేషం. ఈ కార్యక్రమానికి బెంగళూరు గ్రామీణ పార్లమెంట్ నియోజకవర్గ సభ్యుడు, ప్రముఖ హృద్రోగ నిపుణుడు డాక్టర్ సి.ఎన్.మంజునాథ్ ముఖ్యఅతిథిగా హాజరై పట్టభద్రులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆరోగ్య సంరక్షణ వృత్తిలో నీతి, నైతిక విలువలు, బలమైన కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సంపూర్ణ శారీరక పరీక్షలు మరియు తక్కువ ఖర్చుతో కూడుకున్న వైద్యం ప్రస్తుత కాలంలో తక్షణ అవసరం అని పేర్కొన్నారు. వైద్య రంగంలో సాంకేతికత ఎంత అభివృద్ధి చెందుతున్నప్పటికీ, మానవీయ స్పర్శకు ఏదీ సాటిరాదని డాక్టర్ మంజునాథ్ పేర్కొన్నారు. గ్రామీణ ఆరోగ్య సంరక్షణను బలోపేతం చేయడానికి, ఎంబీబీఎస్ పూర్తి చేసిన తరువాత గ్రామాల్లో సేవ చేయడానికి మొగ్గు చూపే నీట్-పిజీ అభ్యర్థులకు ప్రభుత్వం అదనపు మార్కులు కేటాయించాలని ఆయన ప్రతిపాదించారు. విశాఖ పార్లమెంట్ సభ్యులు, గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ మాట్లాడుతూ రోగుల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించడం వైద్య వృత్తికి పునాది లాంటిదని పేర్కొన్నారు.

రోబోటిక్ సర్జరీ వంటి అత్యాధునిక ఆవిష్కరణలు విప్లవాత్మక మార్పులు తెచ్చినప్పటికి అవి నైపుణ్యం కలిగిన సర్జన్ స్థానాన్ని భర్తీ చేయలేవని ఆయన పేర్కొన్నారు. ఆరోగ్య సంరక్షణ ఖర్చులు పెరగడానికి గల అంతర్గత కారణాలను అర్థం చేసుకోవాలని మరియు అంకితభావంతో కూడిన మానవతా సేవ ద్వారా ప్రజల నమ్మకాన్ని తిరిగి పెంపొందించుకోవడంపై దృష్టి పెట్టాలని శ్రీభరత్ యువ వైద్యులను కోరారు. కార్యక్రమంలో గీతం ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, గీతం దంత వైద్య కళాశాల ఆస్పత్రి ప్రిన్సిపాల్ డాక్టర్ వి.వి.నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవలో హెల్పింగ్ హాండ్స్

## విశాఖ జిల్లాలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు



**మాడుగుల , జూన్ 20 ( మనం న్యూస్ ) :** విశాఖ గోపాలపట్నం కేంద్రంగా గత కొంతకాలంగా సమావేశాలు అందిస్తూ ఫ్రెండ్స్ హెల్పింగ్ హాండ్స్ వెల్ఫేర్ సొసైటీ సంస్థ ప్రజల మన్ననలు పొందుతుంది. ఉమ్మడి విశాఖ జిల్లాలో గల విశాఖ అనకాపల్లి అల్లూరి జిల్లా ప్రాంతాల్లో వివిధ సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఈ సంస్థ తాజాగా అల్లూరు జిల్లాలో గల అరకు, పాడేరు, అనకాపల్లి జిల్లా మాడుగుల మండలం ఎం కోడూరు, కురుమనాథ పురం, మాడుగుల ప్రాంతాల్లో గల పలు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న సుమారుగా 300 మంది విద్యార్థులకు పుస్తకాలు విద్యాసామాగ్రి కిట్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా సంస్థ చేస్తున్న కార్యక్రమాలను ఉపాధ్యాయులతో పాటు పలువురు పెద్దలు కూడా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు పి మణికంఠ, సభ్యులు వి అవినాష్, బి పవన్, బి అరుణ పాల్గొన్నారు

# నరసింహ స్వామి వారి దేవస్థానంలో శుభ్రత పరిశుభ్రత




**సింహాచలం , జూన్ 20 ( మనం న్యూస్ ) :** శ్రీ స్వామి వారి దేవస్థానంలో రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో నేడు సింహగిరి పై స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా మూడవ శనివారం రాజ గోపురం ఎదురుగా మరియు నక్షత్రవనం, కొండ పైన బస్ స్టేషన్, వివిధ ప్రాంతాల్లో ఆలయ సిబ్బందితో కలిసి కార్యనిర్వహణాధికారి జల్లేపల్లి వెంకట్రావు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బండారు రాం బాబు, సహాయ కార్య నిర్వహణాధికారి, వాడ్రేవు రమణ మూర్తి, పిల్లా శ్రీనివాసరావు ,పంతం శ్రీనివాస్ పర్యవేక్షణ అధికారి రాజ్యలక్ష్మి , సత్య వాణి, పాలూరి నరసింహా రావు, శుభ్రత పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. తదనంతరం ఉద్యోగు లందరితో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహిం చారు.స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ నేను, నా పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతి రోజు కొంత సమయం కేటాయిస్తానని, నా వంతు కృషిగా స్వచ్ఛత కార్యక్రమాలకొరకు శ్రమదానం చేసి పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉంటానని, ఈ రోజు పరిశుభ్రత గురించి నేను వేసిన ఈ ముందడుగు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని శుభ్రపరచడంలో సహాయం చేస్తుందని నమ్ముతూ... ఈరోజు నుండి నా తోటి వారికి కూడ స్వచ్ఛత కొరకు తడి చెత్త పొడి చెత్త వేరు చెయ్యటం పై అవగాహన కల్పించడానికి ప్రయత్నిస్తానని మన ఆంధ్రప్రదేశ్ ను స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేటట్లు నా వంతు కృషి చేస్తానని ఆలయకార్యనిర్వహణాధికారి జల్లేపల్లి వెంకట్రావు ప్రమాణం చేస్తు ఆలయ ఉద్యోగులు శానిటరీ విభాగం ఉద్యోగులకు అవగాహన కల్పిస్తూ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారులు సీనియర్ మరియు జూనియర్ సహాయకులు ఆలయ సిబ్బంది సానిటరీ సూపర్వైజర్ ఖాదరి కృష్ణ ఇంజనీరింగ్ సిబ్బంది సానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.

# మృతి చెందిన జనసైనికుడి కుటుంబానికి అండగా నిలిచిన జనసైనికులు



**అనకాపల్లి / చీడికాడ , జూన్ 20 ( మనం న్యూస్ ) :** మాడుగుల నియోజకవర్గం చీడికాడ మండలం చుక్కపల్లి గ్రామం లో ఇటీవల ప్రమాదవ శాత్తు మృతి చెందిన క్రియాశీలక జనసైనికుడు వరహాలరావు కుటుంబానికి నియోజవర్గ జనసైనికులు సహకారంతో సమకూర్చిన 40000 రూపాయలను నగదును అందజేశారు.ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షుడు జి వి మూర్తి,జిల్లా పార్టీ కార్యదర్శి గుమ్మడి శ్రీరాం,సీనియర్ నాయకులు మజ్జి కృష్ణ,గుమ్మడి సంతోష్,సూరిబాబు,సోము నాయుడు,అప్పారావు,నాగేష్ తో పాటు చుక్కపల్లి గ్రామ నాయకులు జనసైనికులు పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియ నిర్వహణ కోసం జిల్లా పరిశీలకుల నియామకం


## 28 మంది ఐఏఎస్ అధికారులకు బాధ్యతలు

**విశాఖపట్నం , జూన్ 20 ( మనం న్యూస్ ) :** ప్రభుత్వం చేపట్టిన సర్ కార్యక్రమం పకడ్బందీ నిర్వహణకు జిల్లా పరిశీలకులుగా ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం నియమించింది. ఎం.ఎం.నాయక్ గుంటూరు.సీహెచ్. శ్రీధర్-కృష్ణా..ఎంవీ శేషగిరిబాబు- ఎన్టీఆర్. కె.కన్నబాబు - బాపట్ల.ముత్యాలరాజు- పల్నాడు.ఎ. సూర్యకుమారి -ప్రకాశం.జి. రేఖారాణి - నెల్లూరు..గంధం చంద్రుడు-తిరుపతి.కేవీఎన్ చక్రధర్ బాబు - అన్నమయ్య.డాక్టర్ ఎ. మల్లికార్జున- చిత్తూరు.వి.ప్రసన్న వెంకటేశ్- పోలవరం.పట్టన్ శెట్టి రవిసుభాష్ - మార్కాపురం.లోతేటి శివశంకర్- ఏలూరు.ఎం.వేణుగోపాల్రెడ్డి - పశ్చిమగో దావరి.ఎస్. ఢిల్లీరావు- కాకినాడ.డా.కె.మాధవీలత - తూర్పుగోదావరి.జి. క్రిస్ట్ కిషోర్- అనంతపురం.ఎం.గౌతమి- అనకాపల్లి.పి.ప్రశాంతి - నంద్యాల.డా.కె. శ్రీనివాసులు- శ్రీసత్యసాయి.బి. లావణ్యవేణి- కర్నూలు.ఎస్. భార్గవి- విశాఖపట్నం.జె. వెంకటమురళి- పార్వతీపురం మన్యం.టీఎస్ చేతన్- వైఎస్సార్ కడప.బి. నవ్య- డా.బీఆర్.అంబేద్కర్ కోనసీమ.రోణంకి కూర్మ నాథ్- శ్రీకాకుళం.రోణంకి గోపాలకృష్ణ- విజయనగరం.సీవీ ప్రవీణ్ ఆదిత్య- అల్లూరి సీతారామరాజు. జిల్లాలకు నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

## త్రిశూల్ వద్ద వీఎంఆర్డిఏ ఆధ్వర్యంలో యోగా సాధన

**విశాఖపట్నం , జూన్ 20 ( మనం న్యూస్ ) :** అంతర్జాతీయ యోగాదినోత్సవం పురస్కరించుకొని వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ , మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్. తేజ్ భరత్ ఆదేశాలతో యోగా దినోత్సవం కైలాసగిరి పై ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం కైలాసగిరి పై ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన త్రిశూల్ వద్ద జరిగిన కార్యక్రమంలో విఎంఆర్డిఎ ఉద్యోగులు, యోగాభ్యాసకులు పాల్గొని యోగా సాధన చేశారు. యోగా గురువు మొల్లేటి కిరణ్ యోగా వలన కలిగే ప్రయోజనాలు వివరిస్తూ పలు యోగాస నాలను వేయించారు. ఆయా యోగాసనాల వల్ల మానసిక, శారీరక ఆరోగ్య పరంగా ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో వివరించారు. ఈ సందర్భంగా వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ మాట్లా డుతూ ప్రకృతి అందాల నడుమ ఉన్న కైలాసగిరిలో యోగ కార్యక్రమాన్ని నిర్వహిం చడం ఆనందంగా ఉందని, యోగ అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదు,



శరీరం, మనస్సు, ఆత్మ మధ్య సమతుల్య తను సాధించే జీవన విధానమని పేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చొరవతో, రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో యోగ ను మన జీవన విధానంలో ఒక భాగం చేసుకోవాలని పేర్కొన్నారు. నేటి యాంత్రిక జీవనశైలిలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి యోగ అత్యంత అవసరమని, యువత ప్రతిరోజూ కొంత సమయం యోగ సాధనకు కేటాయిస్తే శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుంది అని పేర్కొన్నారు. ఆరోగ్య వంతమైన సమాజ నిర్మాణానికి యోగ కీలక పాత్ర పోషిస్తుం దని, విఎంఆర్డిఎ పరిధి లో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడేలా ఆరోగ్యం, పర్యావరణం, మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రతి కుటుంబంలో యోగ ఒక దినచర్యగా మారాలని ఆకాంక్షిస్తున్నామని వివరిం చారు. కార్యక్రమంలో కార్యదర్శి మురళీ కృష్ణ, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, పర్యవేక్షక ఇంజినీర్ మధుసూదన రావు, అటవీ శాఖ అధికారి రమణమూర్తి , ము ఖ్య గణాంక అధికారి హరిప్రసాద్ , విఎం ఆర్డిఏ ఉద్యోగస్తులు, వాల్తేర్ క్లబ్, సెంట్రల్ పార్క్‌యోగా భ్యాసకులు పాల్గొన్నారు.

## యోగాసనాలు వేసిన జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ , జాయింట్ కలెక్టర్ శౌర్యమాన్ పటేల్



**అనకాపల్లి (గొలుగొండ) , జూన్ 20 ( మనం న్యూస్ ) :** గొలుగొండ మండల బుధవారం ఉదయం కృష్ణదేవి పేట అల్లూరి సీతారామరాజు స్మృతి వనంలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం పండగ వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్ పాల్గొని యోగాసనాలు వేశారు. పెద్ద సంఖ్యలో పాల్గొని యోగ సాధన చేశారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ, విప్లవ జ్యోతి శ్రీ అల్లూరి సీతారామరాజు శృతి వనములో యోగాసనాలు వేయడం ఎంతో మరియు ఆనందంగా ఉందన్నారు. యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన అత్యంత గొప్ప ప్రాచీన వారసత్వ సంపద అని, యోగాలో ప్రపంచానికే మన దేశం మార్గదర్శిగా నిలిచిందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కృషితో అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభించిందని, నేడు అనేక దేశాలు యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవడం భారతదేశానికి గర్వకారణమని అన్నారు. ప్రస్తుత కాలంలో చిన్నారుల నుంచి పెద్దల వరకు, విద్యార్థుల నుంచి ఉ ద్యోగుల వరకు ప్రతి ఒక్కరూ మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని, అలాంటి పరిస్థితుల్లో యోగా ఒక వరంలా పనిచేస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ యోగాను తమ దయినందిన జీవితంలో భాగం చేసుకుని ప్రతిరోజూ కొంత సమయం యోగ సాధనకు కేటాయించాలని సూచించారు. యోగ ద్వారా ఆరోగ్యవంతమైన, ఆనందకరమైన జీవితం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్డీవో నర్సీపట్నం మండల స్పెషల్ ఆఫీసర్స్ ఎంపీడీవోస్ తహసిల్దార్లు, జిల్లా అధికారులు, మరియు, యోగా సాధకులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

**మధురవాడ , జూన్ 20 ( మనం న్యూస్ ) :** మధురవాడ పరిధిలోని నగరంపాలెం మద్యం దుకాణం వద్ద శనివారం ఉదయం ఒక వ్యక్తి మృత దేహం అనుమానాస్పద స్థితిలో లభ్యమైంది స్థానికుల సమాచారం మేరకు పీఎం పాలెం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలిం చారు మృతుడిని వాంబేకాలనీ (బ్లాక్-3, 3వ అంతస్తు)కి చెందిన కోన పీయేది రాజు (48),తండ్రి/ పెంటయ్య గా గుర్తించారు మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు ఈ



మేరకు పోలీసులు అనుమా నాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సమాన పనికి సమాన వేతనం కల్పించాలి

## చనిపోయిన, పదవి విరమణ పొందిన కార్మికులు పిల్లలు కు ఉద్యోగాలు కల్పించాలి

**అనకాపల్లి , జూన్ 20 ( మనం న్యూస్ ) :** సమాన పనికి సమాన వేతనం కల్పించాలని,మున్సిపల్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు జీవీఎంసీ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు కోన లక్ష్మణ డిమాండ్ చేశారు.ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో శనివారం జీవీఎంసీ అనకాపల్లి జోన్ కార్యాలయంలో ధర్నా నిర్వహించి యిన్ ఛార్జ్ కమిషనర్ కి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా లక్ష్మణ మాట్లాడుతూ ప్రభుత్వం జీవో 244 ప్రకారం చనిపోయిన, పదవి విరమణ పొందిన కార్మికులు పిల్లలు కు ఉద్యోగాలు కల్పించాలని, కార్మికులకు ఇళ్ల స్థలాలు, సంక్షేమ పథకాలు, గ్రాట్యుటీ, పీఆర్సీ అమలు చేయడంతో పాటు 30 శాతం మధ్యంతర భృతి, పెండింగ్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. , జీఓ ఎంఎస్ నెం.25 ప్రకారం మరణించిన కార్మికుల కుటుంబాలకు నష్టపరిహారం అందించాలని కోరారు. అలాగే స్కూల్ స్వీపర్లు, పార్కు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని అన్నారు.స్వీపింగ్ మిషన్ల వినియోగం వల్ల అధిక వ్యయం అవుతున్నప్పటికీ ఆశించిన ఫలితాలు రావడం లేదని, వాటి స్థానంలో స్థానిక




కార్మికులను నియమించి పారిశుధ్య పనులు నిర్వహించాలని సూచించారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 62 సంవత్సరాలకు పెంచాలని, థర్డ్ పార్టీ కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేయాలని, హైకోర్టు తీర్పు మేరకు ఒప్పంద కార్మికులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు.జూన్ 22న స్థానిక ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు అందజేయనున్నట్లు, జూన్ 24న జిల్లా కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు చేపట్టనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జూలై 7న 'చలో విజయవాడ' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జోన్ అధ్యక్షులు మద్రం శెట్టి అప్పలరాజు, కార్యదర్శి బంగారు రవికుమార్,, నాయకులు నిమ్మకాయల నరసింహమూర్తి, రవికుమార్,అప్పారావు,రామలక్ష్మి పాల్గొన్నారు

## నాలుగు గంటల్లో కుటుంబికులకు మహిళా అప్పగింత

### సీఐ వరప్రసాద్ కు ప్రశంసలు



**విశాఖపట్నం, జూన్ 20 ( మనం న్యూస్ ) :** మానసిక స్థితి బాగోలేక కుటుంబీకులను విడిచి వచ్చిన మహిళలను నాలుగు గంటల్లోనే కుటుంబీకులకు అప్పగించిన సీఐ వరప్రసాద్ కు ప్రశంసలు కురిపిస్తున్నారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నం కు చెందిన 50 ఏళ్ల మహిళ తన మానసిక ఆరోగ్యం సరిగా లేక మన కేజీహెచ్ లో వాళ్ళ ఫ్యామిలీ మెంబర్స్ జాయిన్ చేశారు ఆమె మెంటల్ కండిషన్ కి సంబంధించి చికిత్స జరుగుతుండగా ఆమె కేజీహెచ్ నుంచి రాత్రి సమయంలో వెళ్లిపోయింది. సంఘటనపై వన్ టౌన్ సిఐ వరప్రసాద్ కేసు నమోదు చేసి నాలుగు గంటల వ్యవధి లోనే పోలీసులు తీసుకున్నటువంటి చర్యల కారణంగా ఆమెను గుర్తించి వాళ్ళ కుటుంబ సభ్యులకి అప్పగించారు.కేసు రిజిస్టర్ చేసి వెంటనే టీమ్స్ ని నాలుగు వైపులా పంపించడంతో ఆమెని సక్సెస్ఫుల్గా అప్పగించడంలో ఎస్ఐ శ్రీనివాస్ ప్రశంసనీయమైన పాత్ర పోషించారు

## వైఎస్ జగన్‌ను కలిసిన నర్సీపట్నం మాజీ మున్సిపల్ చైర్మన్ కుటుంబ సభ్యులు



**విజయవాడ , జూన్ 20 ( మనం న్యూస్ ) :** విజయవాడలో బుధవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని నర్సీపట్నం మాజీ మున్సిపల్ చైర్మన్ చింతకాయల అనిత సన్యాసిపాత్రుడు కుమారుడు దొరబాబు తో కలిసి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానిక రాజకీయ పరిణామాలు, నర్సీపట్నం నియోజకవర్గ పరిస్థితులు మరియు పార్టీ బలోపేతానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించినట్లు సమాచారం. అనంతరం దొరబాబు వైఎస్ జగన్‌కు శుభాకాంక్షలు తెలియజేసి, ఆయన ఆశీస్సులు పొందారు.

# నీట్ (యూజీ)-2026 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

**- సమీక్షలో అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్**

**- జిల్లాలో 18 కేంద్రాల్లో పరీక్ష... హాజరుకానున్న 8,015 అభ్యర్థులు**



**విశాఖపట్నం , జూన్ 20 ( మనం న్యూస్ ) :** ఆదివారం నిర్వహించనున్న నీట్ (యూజీ)-2026 పరీక్షను జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా, పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో నీట్ పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్, పోలీసు, సీఆర్‌పీఎఫ్, విద్యా శాఖ తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 18 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 8,015 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. మధ్యాహ్నం 2.00 నుంచి సాయంత్రం 5.15 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నట్లు చెప్పారు. దివ్యాంగ అభ్యర్థులకు అదనంగా ఒక గంట సమయం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థులను ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు మాత్రమే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారని, మధ్యాహ్నం 1.30 గంటలకు కేంద్రాల గేట్లు మూసివేస్తారని స్పష్టం చేశారు. అభ్యర్థులు ముందుగానే కేంద్రాలకు చేరుకుని ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షకు హాజరు కావాలని సూచించారు.పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, వైద్య సదుపాయాలు, అత్యవసర సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని సమీక్షలో ఆదేశించారు. కేంద్రాల వద్ద విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది పరీక్ష ప్రారంభానికి ముందుగానే హాజరై తమ బాధ్యతలను నిర్వర్తించాలన్నారు. ప్రశ్నాపత్రాలు, ఇతర గోప్య పరీక్షా సామగ్రి రవాణా, భద్రత విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి కేంద్రానికి డ్యూటీ మేజిస్ట్రేట్లు, ప్రత్యేక వాహనాలు, రాష్ట్ర పోలీసు సిబ్బంది, సీఆర్‌పీఎఫ్ సిబ్బందిని నియమించినట్లు వెల్లడించారు.

పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పరీక్ష నిర్వహణలో భాగస్వామ్యమవుతున్న అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి, డీసీపీ మణికంఠ, సీఆర్‌పీఎఫ్ డిప్యూటీ కమాండెంట్లు ఎస్. హెచ్. ప్రదీప్ కుమార్ చౌరాసియా , గజేంద్ర సింగ్ భాటి, స్టీల్ ప్లాంట్ కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ వంశీ కృష్ణ, వాల్తేరు కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల కమల్‌జీత్, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ మన్మోహన్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత : డాక్టర్ కందుల నాగరాజు




**విశాఖపట్నం , జూన్ 20 ( మనం న్యూస్ ) :** పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా భావిస్తూ సహకరించాలని శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం చైర్మన్, కె.ఎన్.ఆర్. చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, జనసేన నాయకులు,32వ వార్డు మాజీ కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు పిలుపునిచ్చారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని 32వ వార్డు అల్లిపురం మార్కెట్ ప్రాంతంలో ఆయన ప్రారంభించారు .స్వయంగా చీపురు పట్టి పరిసరాలను శుభ్రంచేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమం పై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్త పారిశుద్ధ్య విప్లవాన్ని తీసుకువచ్చిందని చెప్పారు. అందమైన నగరాలను నిర్మించాలనే లక్ష్యంతో, కూటమికి చెందిన ఎన్నికైన ప్రతినిధులు "ఆపరేషన్ క్లీన్ స్వీప్" "స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర" కార్యక్రమాలను నేరుగా క్షేత్రస్థాయికి తీసుకువెళ్లి ప్రారంభించారని వెల్లడించారు.ప్రజల భాగస్వామ్యంతో మాత్రమే నిజమైన పరిశుభ్రతను సాధించగలమని చెప్పారు.

నగరాల స్వచ్ఛతలో ప్రజల భాగస్వామ్యం తప్పనిసరని పిలుపునిచ్చారు. స్వచ్ఛతా ప్రమాణాలే ఆపరేషన్ క్లీన్ స్వీప్ లక్ష్యమని, ప్రజా జీవనంలో పరిశుభ్రతే ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా, ప్రజలలో అవగాహన కల్పించడానికి తాము కృషి చేస్తున్నామని, మన పరిసరాలు పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉండాలంటే కేవలం ప్రభుత్వ ప్రయత్నాలు మాత్రమే కాకుండా ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఎస్.ఐ. కీర్తి, వార్డు సెక్రెటరీలు,మేస్త్రీ, సూపర్వైజర్, ఫిష్,వెజిటబుల్ మార్కెట్ వ్యాపారులు, ఎస్.హెచ్.జి.సభ్యులు పాల్గొన్నారు.

# అన్నదాతకు అండగా 'అన్నదాత సుఖీభవ'

**- సీఎం చంద్రబాబు నాయకత్వంలో వ్యవసాయ రంగానికి పునర్వైభవం**
**- వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం**
**- గత ప్రభుత్వ వైఫల్యాలతో దెబ్బతిన్న రంగాలను తిరిగి బలోపేతం చేస్తున్నాం**
**- అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమన్వయం చేస్తున్నాం: మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



**అమరావతి/ చిలకలూరిపేట , జూన్ 20 ( మనం న్యూస్ ) :** రైతు సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న 'అన్నదాత సుఖీభవ--పీఎం కిసాన్' పథకం ద్వారా రాష్ట్రంలోని లక్షలాది రైతు కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గంలోని లింగంగుంట్ల గ్రామంలో శనివారం నిర్వహించిన అన్నదాత సుఖీభవ -పీఎం కిసాన్ నిధుల విడుదల కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, రైతుల అభ్యున్నతికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రైతు కుటుంబానికి సంవత్సరానికి రూ.20 వేల ఆర్థిక సాయం అందించే ఈ పథకం వ్యవసాయ రంగానికి బలమైన అండగా నిలుస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, చిలకలూరిపేట నియోజకవర్గంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ప్రస్తుత పరిణామాలతో పాటు గత పరిస్థితులను కూడా గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. 2014లో ప్రజల అభిప్రాయానికి విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్‌ను రెండు రాష్ట్రాలుగా విభజించారని, ఆ సమయంలో కొత్త రాష్ట్రానికి రాజధాని లేకపోవడం, కార్యాలయాలు లేకపోవడం, ఉద్యోగులు పనిచేసే పరిస్థితులు లేకపోవడం, రూ.16 వేల కోట్ల అప్పుతో రాష్ట్రం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొన్నదని గుర్తు చేశారు. అలాంటి క్లిష్ట సమయంలో రాష్ట్రాన్ని ముందుకు నడిపించగల నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాత్రమేనని ప్రజలు విశ్వసించి బాధ్యతలు అప్పగించారని చెప్పారు. ఆయన సమర్థవంతమైన నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. 2019లో కూడా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా కొనసాగి ఉంటే రాష్ట్రం దేశంలో అగ్రగామిగా నిలిచేదని అభిప్రాయపడ్డారు. అయితే 2019 ఎన్నికల్లో తప్పుడు హామీలు, మాయమాటలతో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రాష్ట్రంలోని వ్యవస్థలను దెబ్బతీసిందని విమర్శించారు. అన్ని వర్గాల ప్రజల మధ్య విభేదాలు సృష్టించి, హరిజన, గిరిజన, బడుగు బలహీన వర్గాల ప్రయోజనాలను దెబ్బతీసిందన్నారు. 2024 ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోదీ, తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కలిసి కూటమిగా ఏర్పడి పోటీ చేయగా, రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టగల నాయకుడు చంద్రబాబేనని ప్రజలు విశ్వసించారని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీవ్రంగా దెబ్బతిన్నట్లు గుర్తించామని, అన్ని శాఖల ఖజానాలు ఖాళీ అయ్యాయని చెప్పారు. అయినప్పటికీ ఎన్నికల హామీలు, సూపర్ సిక్స్ పథకాల అమలుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఇటీవల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పాలనా రికార్డును అధిగమించిందని తెలిపారు.

### రైతు కుటుంబానికి ఏడాదికి రూ.20 వేల ఆర్థిక సాయం

అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా గత ఏడాది రాష్ట్ర ప్రభుత్వం మొత్తం రూ.8,985.41 కోట్లు పంపిణీ చేసిందని మంత్రి తెలిపారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.6,560.18 కోట్లు, కేంద్ర ప్రభుత్వ వాటా రూ.2,425.23 కోట్లు ఉన్నాయని చెప్పారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా అమలవుతున్న ఈ పథకం ద్వారా అర్హత కలిగిన ప్రతి రైతు కుటుంబానికి సంవత్సరానికి రూ.20 వేల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు, కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పథకం కింద రూ.6 వేలు అందిస్తోందన్నారు. ఈ మొత్తాన్ని మూడు విడతల్లో రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు చెప్పారు. ఈ ఏడాది తొలి విడతలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం రూ.5 వేలు, కేంద్ర ప్రభుత్వం రూ.2 వేలు కలిపి ఒక్కో రైతు ఖాతాలో రూ.7 వేలు జమ చేసామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 46,85,838 రైతు కుటుంబాలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందాయని వెల్లడించారు. వీరిలో 45,69,817 మంది భూ యజమాని రైతులు, 1,16,021 మంది అటవీ హక్కుల చట్టం కింద సాగు చేస్తున్న రైతు కుటుంబాలు ఉన్నాయని పేర్కొన్నారు. మొత్తం రూ.3,125.47 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసామని తెలిపారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.2,342.92 కోట్లు, కేంద్ర ప్రభుత్వ వాటా రూ.782.55 కోట్లు అని వివరించారు.

### రైతు సంక్షేమంపై ఆచరణలో చూపిన నాయకుడు చంద్రబాబు

రైతుల గురించి మాట్లాడేవారు చాలా మంది ఉన్నప్పటికీ, రైతు సంక్షేమాన్ని ఆచరణలో చూపించిన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడేనని మంత్రి అన్నారు. తాను ఒక రైతుగా, పౌరుడిగా ఇందుకు గర్వపడుతున్నానని చెప్పారు. గత ఐదేళ్లలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వ్యవసాయ, సాగునీటి శాఖలను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. రైతు భరోసా పేరుతో రైతులను మోసం చేసిందన్నారు. ప్రస్తుతం రైతులకు ఆర్థిక సాయం అందిస్తూ కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. భూసార పరిరక్షణ, స్ప్రింక్లర్లు, డ్రిప్ ఇరిగేషన్, వ్యవసాయ యాంత్రీకరణ, డ్రోన్ల వినియోగం వంటి కార్యక్రమాలు గతంలో నిలిచిపోయాయని, ప్రస్తుతం వాటిని పునరుద్ధరించి రైతులకు అందిస్తున్నామని తెలిపారు. వ్యవసాయ రంగంలో అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావం కూడా ఉంటోందని, శాస్త్రవేత్తల సూచనలు, ఆధునిక సాంకేతికతను వినియోగించి వ్యవసాయం చేస్తే లాభదాయకంగా ఉంటుందని రైతులకు సూచించారు. గత ఏడాది పొగాకు, కోకో, ఉల్లి, తోతాపురి మామిడి వంటి పంటలకు మార్కెట్ ధరలు తగ్గిన సందర్భాల్లో రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరలు అందించి రైతులకు తోడ్పాటును అందించిందన్నారు. తోతాపురి మామిడి ధరలు తగ్గిన నేపథ్యంలో ఈ ఏడాది కూడా కిలోకు రూ.4 ప్రోత్సాహకం అందిస్తున్నట్లు తెలిపారు.

### ఎరువుల వినియోగంలో రైతులు జాగ్రత్తలు పాటించాలి

ఎరువుల పంపిణీ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చిందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో యూరియా, డీఏపీ ఎరువులు పుష్కలంగా అందుబాటులో ఉన్నాయని చెప్పారు. అయితే రైతులు యూరియాను అధికంగా వినియోగిస్తున్నారని, దీని వల్ల నేల సారవంతత దెబ్బతినడంతో పాటు పంటలపై ప్రతికూల ప్రభావం పడుతుందని హెచ్చరించారు. రైతులు యాప్ ద్వారా అవసరమైన ఎరువులను పొందుతూ యూరియా వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. ఎరువుల సరఫరాలో ఎక్కడైనా సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని కోరారు. గుంటూరు మిర్చికి ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందని మంత్రి పేర్కొన్నారు. అయితే ఇటీవల చైనాకు ఎగుమతి చేసిన మూడు కంటైనర్ల మిర్చిని రసాయన అవశేషాల కారణంగా తిరిగి పంపించిన ఘటనను గుర్తు చేశారు. అందువల్ల రైతులు రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి, సేంద్రియ వ్యవసాయ పద్ధతుల వైపు మొగ్గు చూపాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం వేగంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, ప్రజలందరూ ప్రభుత్వానికి సహకరించాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు.



## సచివాలయాలను ఆకస్మిక తనిఖీ చేసిన జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్




**విశాఖపట్నం , జూన్ 20 ( మనం న్యూస్ ) :** ప్రజలకు అందించే సేవలు సకాలంలో అందేలా విధులు నిర్వహించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ సచివాలయాల సిబ్బందిని ఆదేశించారు. శనివారం ఆయన ఈస్ట్ జోన్ దసపల్లా హిల్స్ వద్ద ఉన్న 164 ,165 సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ సచివాలయాల్లో ప్రజలకు అందిస్తున్న సేవలు, సిబ్బంది పనితీరు, రోజువారీ విధుల నిర్వహణ తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు. సచివాలయం సిబ్బంది హాజరు వివరాలను, వారికి కేటాయించిన విధులను సచివాలయ అడ్మిన్ చిరంజీవిని అడిగి తెలుసుకొని, ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా సచివాలయ సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కమిషనర్ ఆదేశించారు

ప్రజలు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పెట్టుకున్న అర్జీలను సకాలంలో పరిష్కారం అయ్యేలా చూడాలని, పలు పనులకు సంబంధించిన పురోగతిపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జనగణనకు సంబంధించి సర్ –స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ ఏ విధంగా కొనసాగుతోంది, ప్రోగ్రామ్‌లో భాగంగా క్షేత్రస్థాయిలో చేపడుతున్న చర్యలు, ప్రజల నుంచి సేకరిస్తున్న వివరాలు, వాటి నమోదు ప్రక్రియపై వివరాలను అడిగి తెలుసుకున్నారు.

అలాగే బిఎల్ఓ లు తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారా, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు ఏమిటనే అంశాలపై కమిషనర్ ఆరా తీశారు. ఎన్నికల సంబంధిత ప్రక్రియల్లో ఎలాంటి లోపాలు లేకుండా, పారదర్శకంగా సర్ –స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడం జీవీఎంసీ ప్రధాన లక్ష్యమని, ప్రతి అధికారి, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధ్యతతో పనిచేయాలన్నారు.

# 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు సింహాచలం సిద్ధం

**సింహాచలం , జూన్ 20 ( మనం న్యూస్ ) :** సకల లోకాల రక్షకుడు, భక్తుల కోరికలను తీర్చే కల్పవృక్ష స్వరూపుడు అయిన శ్రీ శ్రీ శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి దివ్య సన్నిధిలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ప్రకృతి సోయగాల మధ్య, పవిత్ర ఆధ్యాత్మిక వాతావరణంలో, వేదఘోషలు మరియు భక్తి పరిమళాల నడుమ జరిగే ఈ మహత్తర కార్యక్రమం భక్తులకు, ప్రజలకు ఒక అపూర్వ అనుభూతిని అందించనుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న “యోగాంధ్రా” కార్యక్రమంలో భాగంగా జూన్ 21వ తేదీ ఉదయం సింహాచలం కొండపై ఉన్న ఆలయ రాజగోపురం ఎదురుగా గల మాడవీధులు వేలాది మంది యోగ సాధకులతోకళకళలాడనున్నాయి. శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, ఆధ్యాత్మిక చైతన్యం అనే మూడు గొప్ప లక్ష్యాలను ప్రజలకు చేరువ చేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం నిర్వహించబడుతోంది. ప్రపంచానికి భారతదేశం అందించిన అమూల్యమైన ఆధ్యాత్మిక సంపద అయిన యోగా, నేడు సర్వమానవాళి ఆరోగ్య సంరక్షణకు మార్గదర్శకంగా నిలుస్తోంది. యోగా ద్వారా మనిషి తన శరీరం, మనస్సు, ఆత్మ మధ్య సమతుల్యతను సాధించి సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందగలడని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. ఈ యోగా మహోత్సవంలో ఆలయ సిబ్బంది, ధార్మిక సిబ్బంది, అర్చకులు, వేద పాఠశాల విద్యార్థులు, ఆలయ అనుబంధ విద్యాసంస్థల విద్యార్థినీ విద్యార్థులు, సేవా వాలంటీర్లు, యువజన సంఘాల ప్రతినిధులు, గ్రామస్తులు, భక్తులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నారు. సుమారు వెయ్యి మందికి పైగా యోగాభ్యాసంలో పాల్గొంటారని అంచనా వేస్తున్నారు. గత పదిహేను రోజులుగా సింహాచలం క్షేత్ర పరిసరాలలో నిరంతరాయంగా యోగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. శిక్షణ పొందిన సాధకులు అంతర్జాతీయ యోగా దినోత్సవం



రోజున సామూహిక యోగాభ్యాసం ద్వారా ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని ప్రపంచానికి చాటిచెప్పనున్నారు. ఉదయ సూర్యకిరణాలు సింహాచలం కొండలను తాకుతుండగా, స్వామివారి సన్నిధిలో వేలాది మంది ఒకే తాటిపై యోగాసనాలు వేస్తూ, ప్రాణాయామం చేస్తూ, ధ్యానంలో లీనమయ్యే దృశ్యం ప్రతి ఒక్కరినీ ఆధ్యాత్మిక పరవశంలో ముంచెత్తనుంది. ప్రకృతి, ఆధ్యాత్మికత, ఆరోగ్యం కలిసిన ఈ అద్భుత సమ్మేళనం సింహాచలం చరిత్రలో ఒక చిరస్మరణీయ ఘట్టంగా నిలిచిపోనుంది. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి జల్లేపల్లి వెంకట్రావు మాట్లాడుతూ, “యోగం అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదు, అది సంపూర్ణ జీవన విధానం. నిత్య జీవితంలో యోగాను భాగం చేసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన, ఆనందమయమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుంది. అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను విజయవంతం చేయడానికి భక్తులు, గ్రామస్తులు, యువత, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని యోగ సాధన ద్వారా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవరచుకోవాలని” పిలుపునిచ్చారు. అలాగే ఈ విశిష్ట కార్యక్రమానికి పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రముఖులు హాజరుకానుండగా, స్థానిక ప్రజలు, వాలంటీర్లు మరియు ఆలయ సిబ్బంది సమన్వయంతో అన్ని ఏర్పాట్లు పూర్తిచేయబడ్డాయి.

# కేజీ బంగారం కన్నా గుప్పెడు మెతుకులు మిన్న : మాడుగుల ఎమ్మెల్యే బండారు

**అనకాపల్లి / చీడికాడ , జూన్ 20 ( మనం న్యూస్ ) :** కేజీ బంగారం కన్నా గుప్పెడు మెతుకులు మిన్న అని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. 23వ విడత సీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని చీడికాడలో ఎమ్మెల్యే శనివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా మాడుగుల నియోజకవర్గం లోని నాలుగు మండలాలకు అన్నదాత సుఖీభవ రైతు భరోసా కింద 30 కోట్ల రూపాయలు కూటమి ప్రభుత్వం అందజేసింది అన్నారు. అన్నదాత సుఖీభవ ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని విద్యుత్ శాఖ కార్యాలయం సమీపాన ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం విశేషంగా కృషి చేస్తుందని. రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని. నేడు రైతులకు అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వంలో రైతులు అనేక రకాలుగా ఇబ్బందులు పడ్డారని నేడు రైతులకు అనేక రకాలుగా కూటం ప్రభుత్వం సహాయ సహకారాలు అందించడమే కాకుండా



అభివృద్ధి పదంలో నడిపించేందుకు కృషి చేస్తుందన్నారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల వ్యవసాయ అధికారులు రైతుల కోసం కృషి చేయడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం వేతనం ఇస్తుంది ఉద్యోగాలు చేస్తున్నాం అనే భావన లేకుండా ఉద్యోగులు తాము తీసుకున్న వేతనానికి తగ్గ సేవ అందించాలని, ఆ లక్ష్యంతోనే ఈ నియోజకవర్గంలో అధికారులు పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. కేజీ బంగారం ఉన్న తినలేమని కడుపు నింపేందుకు గుప్పెడు మెతుకులు కావాలని, అటువంటి గుప్పెడు మెతుకులు సృష్టించే సృష్టికర్త రైతన్న అన్నారు. అటువంటి రైతన్నకు ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తే మరింత ముందుకు దూసుకుపోగలడన్నారు. ప్రభుత్వ సహాయ సహకారం లేక చాలామంది రైతులు వ్యవసాయాన్ని విడిచిపెట్టి ఇతర ప్రాంతాలకు తరలిపోయే పరిస్థితి నుండి నేడు రైతులు సాగు చేసే పరిస్థితికి కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. రైతులు రసాయన ఎరువులను వీడి సేంద్రియ ఎరువులను వాడితే ఆరోగ్యంతో పాటు భూమి కూడా అభివృద్ధి చెందుతుందని ఆ దిశలో ప్రతి ఒక్క రైతు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో,నాలుగు మండలాల వ్యవసాయ అధికారులు, మండల స్థాయి అధికారులు, రైతులు కూటమి నేతలు ప్రజాప్రతినిధులు అధికారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



**ఆనందపురం , జూన్ 20 ( మనం న్యూస్ ) :** ఆనందపురం మండలంలోని వెల్లంకి-2 నుంచి పెద్దిపాలెం వరకు నిర్మించనున్న బీటీ రహదారికి శనివారం శంకుస్థాపన నిర్వహించారు. ఎన్నో ఏళ్లుగా ఈ రహదారి కోసం ఎదురుచూస్తున్న స్థానిక ప్రజలకు కేంద్ర ప్రభుత్వ నిధులతో ఈ పనులు ప్రారంభం కావడం ఆనందాన్ని కలిగించిందని నాయకులు తెలిపారు. భీమిలి ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వ ఎన్ఆర్‌జీఎస్ నిధులతో ఈ రహదారి నిర్మాణ పనులు చేపట్టినట్లు ఎన్డీఏ కూటమి నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఉప్పాడ అప్పారావు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. వెల్లంకి, పెద్దిపాలెం గ్రామాలను అనుసంధానించే ఈ రహదారి మంజూరుతో ప్రజల రవాణా సౌకర్యాలు మెరుగుపడనున్నాయని తెలిపారు. రహదారి నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ ఉపసర్పంచ్ కంచరాపు శ్రీనివాసరావు బీజేపీ విశాఖ జిల్లా మహిళా మోర్చా ఖజాంచీ మాదబత్తుల బుజ్జి, మాజీ జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి ఇంటి సత్తిరాజు, ఎన్డీఏ కూటమి నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## పేకాట శిబిరంపై దాడి.. ఐదుగురు అరెస్ట్,53,000 నగదు స్వాధీనం

**అనకాపల్లి (చీడికాడ) , జూన్ 20 ( మనం న్యూస్ ) :** జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు, జిల్లాలో అసాంఘిక కార్యకలాపాల అణచివేతలో భాగంగా పోలీసులు ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా కె.కోటపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ ఆధ్వర్యంలో, చీడికాడ ఎస్సై నారాయణరావు మరియు వారి పోలీస్ సిబ్బంది శనివారం ప్రత్యేక నిఘా నిర్వహించారు. చీడికాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోనం శివారు ప్రాంతంలో కొందరు వ్యక్తులు రహస్యంగా పేకాట ఆడుతున్నట్లు అందిన నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు మెరుపు దాడి చేశారు. పేకాట ఆడుతూ దొరికిన ఐదుగురు (5) నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నగదు స్వాధీనం: నిందితుల వద్ద నుండి 53,000/- నగదును, పేకాట సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఇటువంటి అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపా లకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా పోలీస్ అధికారులు హెచ్చరించారు.

# మద్యం అక్రమ కేసులో సునీల్ అరెస్టు దురదృష్టకరం : ఉరుకుటి



**విశాఖపట్నం , జూన్ 20 ( మనం న్యూస్ ) :** విశాఖ పట్నం, మద్దిలపాలెం కృష్ణ కాలేజ్ రోడ్డులో గల పార్టీ కార్యాలయంలో జరిగిన పత్రికా సమావేశం లో విశాఖపట్నం జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఉరుకుటి రామచంద్రరావు (చందు) మాట్లడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏలూరు పార్లమెంట్ ఇన్‌చార్జ్, రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కానూరు కారుమూరి సునీల్ కుమార్ ని మద్యం అక్రమాల కేసు పేరుతో అరెస్ట్ చేయడం దురదృష్టకరమైన విషయమనీ. ఈ చర్యలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖ జిల్లా యువజన విభాగం తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమవుతూ, ప్రజల దృష్టిని మళ్లించేందుకు రాజకీయ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోంది. ముఖ్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన బలమైన నాయకులను లక్ష్యంగా చేసుకుని తప్పుడు కేసులు బనాయించడం, వేధించడం, అరెస్టుల పేరుతో భయాందోళనలు సృష్టించడం ఈ ప్రభుత్వ విధానంగా మారింది. సునీల్ కుమార్ ప్రజల్లో బలమైన ఆదరణ కలిగిన నాయకుడు. ఆయనపై ఎలాంటి ఆధారాలు లేకుండానే రాజకీయ ఉద్దేశాలతో కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం. చట్టం అందరికీ సమానంగా ఉండాలి. కానీ ప్రస్తుతం చట్టాన్ని రాజకీయ ఆయుధంగా ఈ కూటమి ప్రభుత్వ ఉపయోగిస్తున్న పరిస్థితి రాష్ట్రంలో కనిపిస్తోంది. కారుమూరి సునీల్ కుమార్ పై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలి. రాజకీయ కక్షసాధింపును ఆపాలి. చట్టాన్ని రాజకీయ ప్రతీకారానికి ఉపయోగించడం మానుకోవాలి. న్యాయ వ్యవస్థపై మాకు పూర్తి విశ్వాసం ఉంది. నిజాలు వెలుగులోకి వస్తాయి. సునీల్ కుమార్ నిర్దోషిగా బయటకు వస్తారని మేము గట్టిగా నమ్ముతున్నాం.గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మద్యం నియంత్రణ లక్ష్యంగా అనేక సంస్కరణలు తీసుకువచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారు 4,380 ప్రైవేట్ మద్యం దుకాణాలను రద్దు చేసి ప్రభుత్వ ఆధ్వర్యంలో విక్రయాలు నిర్వహించే విధానాన్ని ప్రవేశపెట్టారు. దుకాణాల సంఖ్యను గణనీయంగా తగ్గించారు. బెల్ట్ షాపులను తొలగించారు. మద్యం విక్రయాల్లో పారదర్శకత తీసుకురావడానికి ఎన్నో చర్యలు చేపట్టారు. కానీ నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పరిస్థితి పూర్తిగా మారిపోయింది. మళ్లీ ప్రైవేట్ వ్యక్తులకు మద్యం దుకాణాలు అప్పగించడం వలన రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు మద్యం విక్రయాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజలు అదనపు భారం భరించాల్సిన పరిస్థితి ఏర్పడింది. మద్యం నాణ్యతపై కూడా అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కల్తీ మద్యం ఘటనలు వెలుగులోకి వస్తున్నప్పటికీ ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోడ , కొందరు అధికార పార్టీ నాయకులు , వారికి అనుకూల వ్యక్తులు ఇలాంటి వ్యవహారాల్లో ఆరోపణలు ఎదుర్కొన్నా వారికి రక్షణ ఈ కూటమి ప్రభుత్వ కల్పిస్తుంది. ఇప్పటికే రాష్ట్రంలో మద్యం వ్యాపారం కొందరి సిండికేట్ల చేతుల్లోకి వెళ్లింది. ఈ సిండికేట్ల వెనుక ఎవరు ఉన్నారు? ఎవరి ప్రోత్సాహంతో ఈ వ్యవస్థ నడుస్తోంది? ప్రజలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలి. మద్యం అమ్మకాల ద్వారా ఎవరు లాభపడుతున్నారు? ప్రజల జేబుల నుంచి వెళ్తున్న అదనపు డబ్బు ఎక్కడికి వెళ్తోంది? అనే ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.దీనికి తోడు ఇప్పుడు బీచ్ ప్రాంతాల్లో మద్యం విక్రయాలకు అనుమతులు ఇవ్వడం మరింత ఆందోళన కలిగించే అంశం. గోవా తరహాలో బీచ్ లిక్కర్ సంస్కృతిని ఆంధ్రప్రదేశ్‌కు తీసుకురావాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుంది. విశాఖపట్నం, బాపట్ల వంటి ప్రాంతాల బీచ్‌లు కుటుంబాలు, మహిళలు, చిన్నారులు సందర్శించే ప్రదేశాలు.వారాంతాల్లో వేలాది కుటుంబాలు అక్కడికి వచ్చి సమయం గడుపుతుంటాయి. అలాంటి ప్రదేశాల్లో మద్యం విక్రయాలను ప్రోత్సహించడం వల్ల సామాజిక సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. మహిళల భద్రత, యువత భవిష్యత్తు, కుటుంబాల ప్రశాంతత దెబ్బతినే అవకాశం ఉంది. బీచ్ ప్రాంతాల్లో మద్యం విక్రయాల వల్ల అసాంఘిక కార్యకలాపాలు పెరిగితే దానికి బాధ్యత ఎవరు వహిస్తారు? అక్కడ జరిగే అవాంఛనీయ సంఘటనలకు ప్రభుత్వం సమాధానం చెప్పగలదా? స్థానిక ప్రజలు, మహిళా సంఘాలు, సామాజిక సంస్థలు ఈ నిర్ణయాలను వ్యతిరేకిస్తున్నప్పటికీ ప్రభుత్వం వారి అభిప్రాయాలను పట్టించుకోకపోవడం బాధాకరం. ప్రజల ఆరోగ్యం, కుటుంబాల సంక్షేమం, యువత భవిష్యత్తు కంటే మద్యం ద్వారా వచ్చే ఆదాయానికే ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుంది. ఒకవైపు అభివృద్ధి పేరుతో గొప్పలు చెప్పుకుంటూ మరోవైపు మద్యం విక్రయాలను ప్రోత్సహించడం ద్వంద్వ వైఖరికి నిదర్శనం. మేము స్పష్టంగా చెప్పదలిచింది ఒక్కటే. ప్రజల జీవితాలతో ఆడుకునే మద్యం విధానాలను ప్రభుత్వం వెంటనే పునఃసమీక్షించాలి. మద్యం విక్రయాల్లో జరుగుతున్న అవకతవకలపై సమగ్ర విచారణ జరపాలి. అధిక ధరల వసూళ్లు, అదనపు కమిషన్లు, కల్తీ మద్యం పై కఠిన చర్యలు తీసుకోవాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశం లో రాష్ట్ర యువజన విభాగం అధికార ప్రతినిధి మహమ్మద్ ఇమ్రాన్ , రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి జగ్గుపల్లి నరేష్ , రాష్ట్ర యువజన విభాగం సంయుక్త కార్యదర్శి రవి కిరణ్ , నియోజకవర్గం అధ్యక్షులు నాగిరెడ్డి కిరణ్ పాల్గొన్నారు .

# యోగాంధ్ర -2026 రాష్ట్ర స్థాయి పోటీల్లో అనకాపల్లి జిల్లా ప్రతిభ

## మూడు విభాగాల్లో బహుమతులు సాధించిన జిల్లా యోగా క్రీడాకారులు

**అనకాపల్లి , జూన్ 20 ( మనం న్యూస్ ) :** యోగాంధ్ర - 2026 రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో అనకాపల్లి జిల్లా క్రీడాకారులు విశేష ప్రతిభ కనబరిచి పలు బహుమతులు సాధించారు.మహిళల 19--35 సంవత్సరాల వయస్సు విభాగంలో అనకాపల్లి జిల్లాకు చెందిన మళ్ళ శ్రీహిత రాష్ట్ర స్థాయిలో ద్వితీయ బహుమతిని కైవసం చేసుకున్నారు. అలాగే మహిళా సోలో యోగా 36 సంవత్సరాలు పైబడిన సీనియర్ మహిళా విభాగంలో జిల్లాకు చెందిన సి.హెచ్. జయ ద్వితీయ బహుమతి సాధించారు.సింక్రనైజ్డ్ యోగా 36 సంవత్సరాలు పైబడిన సీనియర్ మహిళా విభాగంలో అనకాపల్లి జిల్లాకు చెందిన కే. అర్చన బృందం రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతిని అందుకుంది.విజేతలకు విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో



రాష్ట్ర వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ గారి చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు.రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన విజేతలను జిల్లా అధికారులు, యోగా శిక్షకులు మరియు క్రీడాభిమానులు అభినందించారు.

## అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన టిడిపి అధ్యక్షురాలు సంధ్య



**ముంచంగి పుట్టు , జూన్ 20 ( మనం న్యూస్ ) :** ముంచంగిపుట్టు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు, మదర్ థెరిస్సా సేవా రత్న అవార్డు గ్రహీత కిల్లో సన్యాసమ్మ అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ముంచంగిపుట్టు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు "మదర్ థెరిస్సా సేవా రత్న అవార్డు గ్రహీత కిల్లో సన్యాసమ్మ సంధ్యలి...స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా. ముంచంగిపుట్టు మండలం, మండల కేంద్రం లోని, అంగన్వాడి (కేంద్రం) స్కూల్ ను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అందుతున్న మౌలిక వసతులు, పిల్లలకు పెడుతున్న పౌష్టికాహారం నిర్వహణను ఆమె పరిశీలించారు. ఈ పరిశీలనలో భాగంగా అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు అందుతున్న భోజనం నాణ్యతను స్వయంగా పరిశీలించారు, గర్భిణీలు, బాలింతలకు ఇస్తున్న సరుకులు, పౌష్టికాహారాన్ని తనిఖీ చేశారు. పిల్లలకు అందుతున్న విద్యా బోధన గురించి అడిగి తెలుసుకున్నారు. ప్లాస్టిక్ రహితంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎలాంటి లోపాలు లేకుండా చూసుకోవాలని అంగన్వాడి సిబ్బంది కి సూచించారు. అంగన్వాడీ లో ఉన్న ప్రధాన సమస్యలు, మంచినీటి సమస్య, మరుగుదొడ్ల, సమస్య, వర్షాకాలంలో భవనం స్లాబ్ నుండి నీరు కారుతుండటం వల్ల పిల్లలు కూర్చోవడానికి ఇబ్బందిగా ఉందని . దీనివల్ల గోడలు తడిసిపోయి, భవనం శిథిలావస్థకు చేరుకునే ప్రమాదం ఉందని అంగన్వాడీ సిబ్బంది తెలిపారు, ఈ సమస్యలను ఉన్నతాధి కారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తా నన్నారు. ఈ కార్యక్రమం లో మండల కోశాధికారి కిరసాని పద్మనాభం, తెలుగు రైతు అధ్యక్షులు కిముడు ఉర్దాబ్, మాకవరం పంచాయతీ అధ్యక్షులు కోచో కామరాజు, మండల సోషల్ మీడియా కన్వీనర్ చెట్టి నవీన్ కుమార్, కోచో నర్సు,అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## గొలుగొండ గ్రామంలో పారిశుధ్య పనుల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ విజయకృష్ణ



**గొలుగొండ , జూన్ 20 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి జిల్లా గొలుగొండ గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయకృష్ణ పాల్గొన్నారు. గ్రామంలోని ప్రధాన వీధులు, కాలువలు, పరిసర ప్రాంతాలను పరిశీలిస్తూ పరిశుభ్రత కార్యక్రమాల్లో స్వయంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ అధికారులు, మండల ఎంపీడీవో శ్రీనివాసరావు, గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో పరిశుభ్రతను నిరంతరం కొనసాగించాలని, చెత్త నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజలు కూడా పారిశుధ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని, పరిశుభ్రమైన గ్రామ నిర్మాణానికి అందరూ సహకరించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు

## మామిడిపల్లిలో 'స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర' డ్రైవ్: ప్లాస్టిక్ నిషేధంపై ప్రతిజ్ఞ

**దేవరాపల్లి , జూన్ 20 ( మనం న్యూస్ ) :** స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా దేవరాపల్లి మండలం మామిడిపల్లి గ్రామ పంచాయతీలో శనివారం ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించారు. మండల స్పెషల్ ఆఫీసర్, డీడీఓ మంజులవాణి, జెడ్పీటీసీ కర్రి సత్యం ఆధ్వర్యంలో గ్రామంలో పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి హరిత రాయబారులకు మాత్రమే అప్పగించాలని డీడీఓ మంజులవాణి సూచించారు. రోడ్లపై చెత్త వేయవద్దని కోరారు. ప్లాస్టిక్ భూమిలో కలవకపోవడం వల్ల భవిష్యత్తులో తాగునీటికి తీవ్ర ఇబ్బందులు వస్తాయని హెచ్చరించారు. ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలని పిలుపునిచ్చారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై జరిమానాలు విధిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇంట్లో నిర్మించుకున్న మరుగుదొడ్లనే వాడాలని, బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయవద్దని అవగాహన కల్పించారు. గ్రామ పరిశుభ్రతలో కీలకంగా వ్యవహరిస్తున్న హరిత రాయబారులను అభినందించి సన్మానించారు. వారికి



ప్రజలు సహకరించాలని కోరారు. వీధులు, మురికికాల్వలు శుభ్రంగా ఉంచుకుంటేనే సీజనల్ వ్యాధుల నుంచి బయటపడతామని అధికారులు తెలిపారు. డెంగ్యూ, మలేరియా నివారణకు నీటి నిల్వలు లేకుండా చూడాలన్నారు. పాల్గొన్నవారు ఎంపీడీవో కిరణ్ వరప్రసాద్, తహసీల్దార్ డి.వి. లక్ష్మీనారాయణ, వైస్ ఎంపీపీ పంచాద సింహాచలం నాయుడు, ఇన్‌ఛార్జ్ డిప్యూటీ ఎంపీడీవో ఉమాదేవి, ఏఈ చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి శివ, స్వచ్ఛ భారత్ కోఆర్డినేటర్ వి.పి.వి. త్రినాథ్, ఐసీడీఎస్ సూపర్వైజర్ జి. ఆదిలక్ష్మితో పాటు పలువురు అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 87 వార్డ్ పరిధిలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర పాల్గొన్న పల్లా

**గాజువాక , జూన్ 20 ( మనం న్యూస్ ) :** గాజువాక నియోజకవర్గం 87వ వార్డు పరిధి గణేష్ నగర్ ఘనంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర అధ్యక్షులు గాజువాక నియోజకవర్గం శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు,జిల్లా కలెక్టర్ ముత్తింబాక అభిషిక్త్ కిశోర్ (ఐఏఎస్) , జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ (ఐఏఎస్), మాజీ రాష్ట్ర కార్యదర్శి మజ్జి కార్పొరేటర్ బోండా జగన్నాథం జగన్ జీవీఎంసీ నల్లనయ్య. సీ ఎం హెచ్ఓ ముఖ్య అతిథులుగా పాల్గొని కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో తీర్చిదిద్దేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమమే స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర ఇందులో భాగంగా ప్రతి నెలా మూడో శనివారం రాష్ట్రవ్యాప్తంగా సామూహిక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మన పరిసరాలను



శుభ్రపరుచుకోవాలని, మన ఇంట్లో చెత్తను ప్రతిరోజు వస్తున్న చెత్త బండికి అందజేయాలని, చెత్తను సక్రమంగా సేకరించి, పునర్వినియోగం చేయడంపై ప్రజలకు అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్, సింహాద్రి.ఏ ఎం హెచ్ ఓ, కిరణ్ కుమార్.స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్, 87వ వార్డు సానిటరీ ఇన్స్పెక్టర్ అనిల్.వార్డ్ అధ్యక్షులు విజయరామరాజు, సెక్రెటరీ బొట్టా ప్రకాష్, బెల్లంకొండ రాజన్ రాజు , జాన్ రమేష్, కణితి ఈశ్వరరావు, ఆనంద్ కుమార్, కదుపుల్ల శ్రీను, జీవీఎంసీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రను విజయవంతం చేయండి : టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా

**విశాఖపట్నం , జూన్ 20 ( మనం న్యూస్ ) :** విశాఖ వడ్లపూడి తిరుమల నగర్ లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్థానిక ఎమ్మెల్యే పల్లా పిలుపునిచ్చారు. సమర్థవంతమైన నాయకుని చేతిలో ఈ రాష్ట్రం తొందర్లోనే స్వర్ణాంధ్రప్రదేశ్గా మారుతుందని ముఖ్యమంత్రి పై ఈ రాష్ట్ర ప్రజలకు పూర్తి విశ్వాసం ఉందని స్వచ్ఛ్ ఆంధ్ర తో పాటు ఈ రాష్ట్ర భవిష్యత్తు కోసం ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలకై మేము ముందుండి ఈ రాష్ట్రాన్ని నడిపిస్తామని రాష్ట్ర టిడిపి అధ్యక్షులు స్థానిక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, జీవీఎంసీ మున్సిపల్ కమిషనర్ కేతన్ గార్గ్, స్వచ్ఛ ఆంధ్ర కమిషన్ డైరెక్టర్ నాగలక్ష్మి





పాల్గొన్నారు. స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ అనేది అందరి బాధ్యత అని కేవలం ప్రభుత్వం ఒక్కటే పని చేస్తే సరిపోతుందని ప్రజల సహాయ సహకారాలు కూడా మాకు కావాలని కలెక్టర్ అన్నారు. టెర్రస్ గార్డెన్ ఈ మధ్యకాలంలో పట్టణాల్లో అత్యంత ప్రసిద్ధి చెందుతుంది తద్వారా కొంతమేరకు కాలుష్యాన్ని నియంత్రించవచ్చు కనుక ప్రతి ఒక్కరూ వారి ఇంట్లో మొక్కలు పెంచే విధంగా ప్రయత్నించాలని మున్సిపల్ కమిషనర్ కోరారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం కూటమి ప్రభుత్వం చేస్తుందని ప్రజల్లో ఇటువంటి మార్పు రావడం సమాజ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని స్వచ్ఛ్ ఆంధ్ర కమిషన్ డైరెక్టర్ తెలిపారు.

# బాల్య వివాహాలకు చెక్ పెట్టాలి : ఎస్ఐ లతాశ్రీ

## బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై ఐకెపి సెంటర్లో అవగాహన సదస్సు

**చింతూరు , జూన్ 20 ( మనం న్యూస్ ) :** బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టాలని చింతూరు మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ లతాశ్రీ పిలుపునిచ్చారు. బాలికలకు 18 సంవత్సరాలు, బాలురకు 21 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహాలు జరపాలని సూచించారు. స్థానికంగా నిర్వహించిన ఐకెపి కార్యాలయంలో అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి వివరించి జాగ్రత్తలు తెలియజేశారు. మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులు, మొబైల్ ఫోన్ల ద్వారా జరిగే మోసాలు, ట్రాపింగ్ ఘటనలపై అవగాహన కల్పించారు. మహిళలను ఎవరైనా వేధించినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని, అవసరమైతే 112 అత్యవసర సేవలకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మైనర్ బాలికలపై లైంగిక దాడులకు పాల్పడిన వారిపై పోక్సో చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**సైబర్ నేరాల పట్ల జాగ్రత్త వహించండి– ఎస్ఐ సంతోష్ కుమార్**



ఈ సందర్భంగా ఎస్ఐ సంతోష్ కుమార్ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. డిజిటల్ అరెస్టు పేరుతో వాట్సాప్ కాల్స్ చేసి డబ్బులు డిమాండ్ చేసే మోసగాళ్లను నమ్మవద్దని, అలాంటి కాల్స్ వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. మైనర్ బాలురు, బాలికలు డ్రైవింగ్ చేస్తే వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులపైనా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. హెల్మెట్ ధరించడం వల్ల రోడ్డు ప్రమాదాల్లో ప్రాణనష్టం గణనీయంగా తగ్గుతుందని పేర్కొంటూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ వినియోగించాలని సూచించారు. వాహనదారులు అవసరమైన అన్ని పత్రాలు వెంట ఉంచుకోవాలని తెలిపారు.

**ఆత్మహత్యలపై అవగాహన కల్పించిన– సిడిపిఓ జయలక్ష్మి**

సీడీపీఓ పి. జయలక్ష్మి మాట్లాడుతూ చిన్నచిన్న కుటుంబ సమస్యలకు మహిళలు ఆవేశపడి ఆత్మహత్యలకు పాల్పడకూడదన్నారు. అలాంటి చర్యల వల్ల పిల్లలు అనాథలవడంతో పాటు కుటుంబ సభ్యులు తీవ్ర వేదనకు



గురవుతారని చెప్పారు. సమస్యలకు ఆత్మహత్య పరిష్కారం కాదని హితవు పలికారు.. వెలుగు ఏపీఎం సుధాకర్ మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో మహిళా విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలని, మహిళ చదువుకుంటే కుటుంబం మొత్తం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సీసీలు, మహిళా సంఘాల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

WANTED REPORTERS

మనం
జనం కోసం అక్షర యజ్ఞం...

రెండు తెలుగు రాష్ట్రాల్లో తనకంటూ ఓ ప్రత్యేకతను సంతరించుకుని ప్రజల గొంతుకై కొనసాగుతున్న మనం తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు విలేకరులు కావలెను. స్థానిక సమస్యలపై అవగాహన కలిగి తెలుగు భాషపై పట్టున్నవారు సంప్రదించగలరు..

కావలసిన జిల్లాలు

విశాఖపట్నం , అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు

పైన పేర్కొన్న జిల్లాలకు వాటి పరిధిలోని మండలాలకు రిక్రూట్మెంట్ జరుగుతుంది.

ఆసక్తి కలవారు సంప్రదించగలరు

విలేకరులు కావలెను (కాంటాక్ట్ ఇమీడియెట్లీ)

ఎం.వి.ఎస్.జి. తిలక్, ఉత్తరాంధ్ర రీజినల్ బ్యూరో చీఫ్

e-mail id : journalist.tilak03@gmail.com

సంప్రదించాల్సిన నెంబరు : 94945 24365

# ఆంధ్రప్రదేశ్ లో సెంచరీ ప్లై విస్తరణ ప్రణాళికలు

**విశాఖపట్నం , జూన్ 20 ( మనం న్యూస్ ) :** ఆంధ్రప్రదేశ్‌లోని కడప జిల్లా బద్వేలులో రూ. 1,000 కోట్ల ప్రారంభ పెట్టుబడితో తమ ఇంటిగ్రేటెడ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం ద్వారా సెంచరీప్లై (ఇండియా) లిమిటెడ్ రాష్ట్రంతో తమ బంధాన్ని మరింత బలోపేతం చేసుకున్న సంగతి తెలిసిందే. కోల్‌కతాలో 'ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్' (ఐసిసి) నిర్వహించిన కార్యక్రమంలో ఈ సంస్థ అత్యంత కీలక భూమిక పోషించింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున ఐటీ, ఎలక్ట్రానిక్స్ ఢ కమ్యూనికేషన్ మరియు మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ ఈ కార్యక్రమంలో పాల్గొనడంతో పాటుగా పెట్టుబడిదారులకు ఆంధ్రప్రదేశ్ ఒక స్వర్గధామంగా నిలుస్తుందని భరోసా అందించారు. రాష్ట్రానికి సంబంధించిన మూడు ముఖ్యమైన అంశాలుగా వేగం , స్థిరత్వం మరియు సేవలను మంత్రి పేర్కొన్నారు. ఐసిసి ఉపాధ్యక్షులు , సెంచరీ ప్లైబోర్డ్స్ (ఇండియా) లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేశవ్ భజంకా మాట్లాడుతూ రెండు నెలల క్రితం తాము సమావేశమైనప్పుడు బెంగాల్ నుండి పెట్టుబడిదారులను ఆకర్షించే అవకాశాలపై చర్చించామని చెబుతూ ఈ రోజు ఇలా పారిశ్రామికవేత్తల సమావేశంలో ఆయనతో కలిసి ఉండటం అదృష్టం, గౌరవంగా భావిస్తున్నామన్నారు. స్టాన్‌ఫోర్డ్ నుండి తిరిగి వచ్చిన తర్వాత దేశ నిర్మాణానికి తనను తాను అంకితం చేసుకున్న లోకేష్ వంటి గొప్ప వ్యక్తిని




చూడటం సంతోషంగా ఉందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో తమ బ్రాండ్‌కు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆశిస్తున్నామన్నామన్నారు. సెంచరీ ప్లైబోర్డ్స్ 2024లో బద్వేల్ ప్లాంట్ నుండి మీడియం డెన్సిటీ ఫైబర్‌బోర్డ్ (ఎండిఎఫ్) వాణిజ్య సరఫరాను కూడా ప్రారంభించింది. బద్వేల్ ప్లాంట్ ప్రారంభం తర్వాత, ఈ బ్రాండ్ తన ఎండిఎఫ్ ఉత్పత్తి సామర్థ్యాన్ని 900 నుండి 1900 క్యూబిక్ మీటర్లకు పెంచింది. సెంచరీప్లై యొక్క బద్వేల్ యూనిట్ సుమారు 2,200 మందికి ఉపాధి కల్పించింది. అంతేకాకుండా, కంపెనీకి అవసరమైన ముడి సరుకును బద్వేల్ ప్రాంతంలోని రైతుల నుండి నేరుగా కొనుగోలు చేస్తోంది. భవిష్యత్తు అవసరాలను తీర్చడానికి, రాబోయే 8 ఏళ్లలో 80,000 ఎకరాలలో ప్లైవుడ్ తయారీకి ఉపయోగపడే చెట్లను నాటాలని రైతులను ప్రోత్సహిస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా, ఇప్పటికే 1,000 మంది రైతులు రాయితీ ధరతో 5,000 ఎకరాలలో చెట్లను నాటడానికి ముందుకు వచ్చారు.